





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం
17 జూన్ 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఆ కేంద్రమంత్రి ఎవరో చెప్పండి!

**సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి సవాల్**

**రాష్ట్ర ప్రాజెక్టులను అడ్డుకుంటున్నానన్న ఆరోపణ బోగస్**

**నిధులు ఇవ్వొద్దని చెప్పాననడం సీఎంస్థాయికి తగదు**

**మెట్రో రెండో దశకు కేంద్రం సూత్రప్రాయ అంగీకారం**

**రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడానికి సిద్ధం**

న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు, రాష్ట్ర అభివృద్ధి పనులను తాను అడ్డుకుంటున్నానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఆపాలని తాను ఏ కేంద్రమంత్రికి చెప్పానో పేరు చెప్పాలని సీఎంకు సవాల్ విసిరారు. రాష్ట్ర

# రైతుకు అండగా సమగ్ర కార్యాచరణ

**జూన్ 26 నుంచే రైతుభరోసా నిధుల జమ**

**విత్తనం నుంచి కొనుగోలు వరకు ప్రణాళిక**

**రైతు వేదికల్లోనే ఎరువుల పంపిణీ**

**సన్న వడ్లకు సబ్సిడీ విత్తనాల సరఫరా**

**ఎరువుల కోటాపై కేంద్రంపై ఒత్తిడి**

**కొనుగోళ్ల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**వ్యవసాయానికి సాంకేతికత జోడించాలని సీఎం**



హైదరాబాద్: రాష్ట్రంలో వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విత్తనాల సరఫరా, ఎరువుల అందుబాటు, పంటల నమోదు, కొనుగోళ్లు, నిల్వలు, మార్కెటింగ్ వరకు ప్రతి అంశంపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయశాఖపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో రైతులకు సంపూర్ణ భరోసా కల్పించే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం పంటల సాగు ప్రారంభానికి ముందే రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎకరానికి రూ.6 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించిన సాయంగా సుమారు రూ.9 వేల కోట్ల విడుదలకు సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. ఈ నెల 26న తొలి విడతగా ఎకరం వరకు భూమి కలిగిన సుమారు 73 లక్షల మంది రైతులకు నిధులు జమ చేయాలని నిర్ణయించారు. మిగిలిన రైతులకు దశల వారీగా సాయం అందించనున్నారు. రాష్ట్రంలో ఏ గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగవుతుందనే వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. పంటల నమూనాలు, విస్తీర్ణం, దిగుబడుల అంచనాలు ఖచ్చితంగా నమోదు కావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కోటాల మేరకు పంటల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని చెప్పారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్ల సమయంలో వర్షాల ప్రభావం, నిల్వలు, రవాణా, తూకం, మార్కెటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పంటల కొనుగోలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయశాఖ కార్యదర్శి నేతృత్వంలో వ్యవసాయ సంచాలకుడు, ప్రణాళిక శాఖ కార్యదర్శి, పౌరసరఫరాల శాఖ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దాలని సూచించారు. రైతులు పంట విక్రయాల సమయంలో ఇబ్బందులు పడకుండా శాశ్వత వ్యవస్థను రూపొందించాలని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని



## ఉక్రెయిన్‌పైనే ఇక ట్రంప్ గురి

**ఇరాన్ వివాదం ముగిసిన అధ్యాయమని అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్య**

**రష్యాపై మరిన్ని ఆంక్షల విధింపునకు సంకేతాలు**

**ఉక్రెయిన్‌కు అండగా నిలవాలని జీ--7 దేశాల పిలుపు**

**జీ-7 వేదికగా మోదీకి ఆత్మీయ స్వాగతం పలికిన ట్రంప్**

**నౌకాయాన భద్రతపై ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాలన్న ప్రధాని**

**భద్రతామండలిలో భారత్‌కు స్లొవేకియా మద్దతు ప్రకటన**

ఎవియాన్-లే-బే: పశ్చిమాసియాలో నెలలుగా కొనసాగిన ఉద్రిక్త పరిస్థితులు ఇప్పుడు ముగింపు దశకు చేరుకున్నాయని, ఇకపై తన ప్రధాన దృష్టి ఉక్రెయిన్ యుద్ధంపైనే ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కారం కనుగొనేందుకు తనవంతు ప్రయత్నాలన్నీ చేస్తానని స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ--7 దేశాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న ట్రంప్ ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలు ఇక గత


## ఫీజుల దోపిడీ... భగ్గుమన్న ఏబీవీపీ..
## హైదరాబాద్‌లో ఉద్రిక్తత, పలువురి అరెస్ట్



- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ కోరుతూ ఏబీవీపీ ఆందోళన
- హైదరాబాద్ లో పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ వద్ద ఉద్రిక్తత
- ఫీజుల నియంత్రణకు వెంటనే చట్టం తేవాలని డిమాండ్
- ప్రభుత్వ హామీలున్నా ఫీజుల పెంపుతో ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు
- నిరసనకు దిగిన పలువురు

## తెలంగాణకు అలర్ట్...
## జూన్ 19 నుంచి భారీ వర్షాలు

- తెలంగాణకు భారీ వర్ష సూచన జారీ చేసిన వాతావరణశాఖ
- జూన్ 19 నుంచి వారం రోజుల పాటు తీవ్ర వర్షాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులకు మంత్రి పొంగులేటి సూచనలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక





**పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ. 2 వేల కోట్ల స్కామ్..**

## రేవంత్ అన్నదమ్ములే కోటీశ్వరులయ్యారంటూ హరీశ్ ఫైర్!


**గురుకుల పాఠశాలల్లో భారీ కుంభకోణం జరిగిందన్న హరీశ్**

**తమ శాఖల్లో ఏం జరుగుతోందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా**

**పిల్లలకు ఇచ్చే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా అని మండిపాటు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్‌గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శల డోస్ పెంచాయి. తాజాగా జరిగిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలల టెండర్లలో ఏకంగా రూ. 2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ విసిరిన సవాళ్లకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. గురుకులాల్లో యూనిఫాంలు, బెల్ట కోసం రూ. 1,200 కోట్లు.. ఉప్పులు, పప్పులు, చికెన్, గుడ్ల కోసం రూ.

## సర్వే శాఖ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు..
## ఏసీబీ దాడుల్లో 1.54 కోట్ల నగదు, కిలో బంగారం సీజ్



**భూపరిపాలన శాఖ అధికారి నరహరి నివాసంలో ఏసీబీ సోదాలు**

**ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆకస్మిక దాడులు**

**రూ.5 కోట్లకు పైగా విలువైన ఆస్తులు గుర్తించినట్లు వెల్లడి**

**అధికారి నరహరిని అరెస్ట్ చేసి విచారిస్తున్న ఏసీబీ**

తెలంగాణ భూపరిపాలన, సర్వే విభాగంలో పనిచేస్తున్న ఒక ఉన్నతాధికారి నివాసంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమాస్తులు వెలుగులోకి వచ్చాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సర్వే శాఖ మల్టీ జోన్-2 డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాద్‌తో పాటు మొత్తం 11 ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ నేతృత్వంలోని బృందాలు ఈ సోదాలు చేపట్టాయి. హైదరాబాద్ పాతబస్తీ ఛత్రినాకలోని నరహరి



**కాంగ్రెస్ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు..**

## తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడి

**తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న బండి సంజయ్**

**అక్రమ వలసదారుల ఓట్లపై కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న**

**తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని వ్యాఖ్య**


తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారుల గురించి కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అక్రమ

# హయత్ నగర్ లో మద్యం దుకాణాల వద్ద మందుబాబుల హల్చల్... రోడ్డుపైనే వీరికి సిట్టింగ్ పర్మిషన్...!

**- డిపో రోడ్డు నుంచి ఫైర్ స్టేషన్ రోడ్డు వరకు మహిళలు, సామాన్యులు, ఉద్యోగులు తిరిగే పరిస్థితి లేదు.!**

**- మహిళల భద్రత కంటే మద్యం వ్యాపారుల ప్రయోజనాలే ముఖ్యమా.!**

**- హయత్ నగర్ లో మహిళల సామాన్య ప్రజల భద్రత ప్రశ్నార్థకం.!**




హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి



హయత్ నగర్ సర్కిల్ పరిధిలో కొన్ని మద్యం దుకాణాల వద్ద మందుబాబుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. తాగిన మైకంలో ఘర్షణలకు దిగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారే అన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. మద్యం విక్రయాల కోసం ఏర్పాటు చేసిన దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైనే బార్లను తలపించే విధంగా మారి పోయాయని ఆరోపణలు స్థానికుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. హయత్ నగర్ లో సాయంత్రం సమయం మొదలైతే చాలు కొన్ని వైన్ షాపుల ముందు మద్యం సేవించే వారి గుంపులు కనిపించడం "రహదారులపైనే కూర్చొని మద్యం సేవించడం" "అసభ్యకరంగా ప్రవర్తించడం" గట్టిగా అరవడం వంటి సంఘటనలు నిత్యకృతంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ మార్గంలో నడవాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మహిళలు బయటకు రావాలంటే సెక్యూరిటీ గార్డులు కావాలా.!



పాఠశాలలు, కాలనీలు అపార్ట్మెంట్లు, కోర్టు, కాలేజీలు, ఆర్టీసీ 1 డిపో 2 డిపో ఉన్న కొన్ని మద్యం దుకాణాల వద్ద పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయని మహిళలు వాపోతున్నారు. రాత్రి వేళల్లోనే కాదు" పగటిపూట కూడా మద్యం మత్తులో కొందరు వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మహిళలు బయటకు వెళ్లాలంటే భద్రత కోసం ప్రత్యేక సిబ్బందిని పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తే "ఇది పరిపాలన వైఫల్యం కాదా" అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు

### హయత్ నగర్ పోలీస్ వ్యవస్థ పని చేస్తుందా.!

ప్రజల నుంచి వస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే చట్ట వ్యతిరేక చర్యలు, బహిరంగంగా మద్యం సేవించడం, ట్రాఫిక్ అంతరాయం కలిగించడం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వంటి అంశాలు రోజు కనిపిస్తున్న సంబంధిత శాఖలు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికంగా చిన్నచిన్న తప్పులకు కేసులు నమోదు చేస్తూ, కఠినంగా వివరించే పోలీసులు ప్రజలందరికీ కనిపించే ఈ సమస్యల విషయంలో ఎందుకు మౌనంగా పాటిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి

### ఎక్సైజ్ శాఖకు ఆదాయమేనా.. సమస్యలు కనిపించడం లేదా.!

వైన్స్ షాపుల వద్ద బహిరంగ మద్యం సేవించడం నిబంధనల ఉల్లంఘనలపై స్థానికులు ఫిర్యాదులు, చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించకపోవడం లేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి

### అధికారులను ప్రశ్నిస్తున్న హయత్ నగర్ ప్రాంత కాలనీ ప్రజలు...

రోడ్లను బారులుగా మార్చుతున్న వారిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని హయత్ నగర్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, మహిళల భద్రత, ప్రజల ప్రశాంత జీవనం కంటే మద్యం వ్యాపారుల ప్రయోజనాలే ముఖ్యమా..! అని నిలదీస్తున్నారు. వైన్ షాపుల వద్ద బహిరంగ మద్యం సేవనం తరచూ జరుగుతున్న ఘర్షణలపై పోలీసులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని. సీసీ కెమెరాల పరిరక్షణ పెంచి ప్రత్యేక డ్రైవ్ లో నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు



### దేప భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్షులు రఘు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : జూన్16 :-

మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ లోని సాయిబాబా నగర్ కాలనీ అధ్యక్షులు గా రఘు నూతనంగా ఎన్నికయిన సందర్భంగా, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, శేఖర్ ముదిరాజ్, అలేటి కిరణ్, పెద్దవూర సైదులు, శ్రవణ్ కురుమ మరియు తదితరులు పాల్గొన్నారు....

### గచ్చిబౌలిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం....



గచ్చిబౌలి వార్త మిర్రర్ : గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రానగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి(48) మృతి చెందాడు. ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం ఇంద్రానగర్‌లోని ప్రేమ్ స్వీట్స్ షాప్ సమీపంలో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందింది. దీంతో పెట్రోలింగ్ సిబ్బంది అక్కడికి చేరుకుని 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది అతడిని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు తరచూ అదే ప్రాంతంలో తిరుగుతుండేవాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. మృతుడు బ్లూ కలర్ షర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి, ముఖానికి పొడవాటి నల్లటి గడ్డం కలిగి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గచ్చిబౌలి పోలీసులు తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

## హాస్టల్ లో అగ్నిప్రమాదం...







మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిజన బస్తీలో ఉన్న పూజిత హాస్టల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. హాస్టల్ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సకాలంలో మంటలను అదుపు చేయడంతో అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మంటలు చెలరేగిన వెంటనే హాస్టల్‌లో ఉన్నవారు భయాందోళనలతో సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఇది చెరువా లేక డంపింగ్ యార్డా

**--వారం రోజులలో గుర్రపు డెక్కను తొలగించాలి.. బిఆర్ఎస్ నాయకులు**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : జూన్16 :- మహేశ్వరం నియోజకవర్గం జి.హెచ్.యం.సి బడంగ్పేట్ సర్కిల్ - 16 జిల్లెలగూడ చందన చెరువును సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా చెరువు చుట్టు ప్రక్కల కాలనీ వాసులు మరియు అక్కడికి వచ్చే మార్నింగ్ వాకర్స్ చేసిన విజ్ఞప్తి మేరకు సందర్శించి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్ళి పరిశీలించి చెరువులో నుండి తీసిన గుర్రపు డెక్కను వాకింగ్ చేసే వాకర్స్ ట్రాక్ పైన గత నెల రోజుల క్రితం నుండి చేపడుతున్న పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా చెరువులో నుండి తీసి పక్కకు పోసి అలానే తరలించకుండా వదిలేయడం జరిగింది ఇది గమనించి అక్కడ ధర్నా చేయడం జరిగింది.అధికారులు అలసత్వంతో, సమన్వయలోపంతో మొద్దు నిద్ర పోతూ ప్రజల నుండి వసూలు చేస్తున్న అధిక ఇంటి పన్నులను ఎలాంటి జవాబుదారీతనం లేకుండా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందిని ప్రశ్నించగా మాకేం పట్టనట్టుగా అధికారుల తీరు ఉంది అక్కడ జె.సి.బి పైన పనిచేసేటువంటి వారిని ప్రశ్నించగా గత 20రోజుల నుండి ఇక్కడ ఎలాంటి పనులు చేయటం లేదని వారు తెలియజేయడం జరిగింది ఒక వారం రోజులలో ఇక్కడ ఉన్నటువంటి గుర్రపు డెక్కను తొలగించకపోతే చెరువు బయట రోడ్డు పైన బైఠాయించి 1000 మంది వాకర్స్ తో ధర్నా చేయడం జరుగుతుందని అని హెచ్చరించారు అధికారుల మొద్దు నిద్రతోనా లేక ప్రభుత్వ వైఫల్యంతోనో సర్వాంగ సుందరంగా ఉన్న చెరువును డంపింగ్ యార్డ్ లాగా తయారుచేశారు ఈ మీ వైఖరి ఇలానే ఉన్నట్టు ఐతే తరువాత చర్యలు ఇంకా తీవ్ర స్థాయిలో దీన్ని ఉద్యమంలాగ తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ నాయకులు ఆర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్ధాల భరత్,వాకర్స్ మరియు చుట్టు ప్రక్కల కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా బాధ్యత...

**--అభివృద్ధే మా సంకల్పం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : జూన్16 :- మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి సర్కిల్, జిహెచ్ఎంసి 63వ డివిజన్ పరిధిలోని షాహీనగర్, కొత్తపేట్, నబీల్ కాలనీ మరియు కొత్తపేట్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వర్షపు నీరు, డ్రైనేజ్, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం రూ. 2 కోట్ల 25 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తపేట్ నబీల్ కాలనీలో వర్షపు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా దశలవారీగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే అనేక పనులు పూర్తికాగా, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఈ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.జల్పల్లి సర్కిల్లో ఇప్పటికే వాటర్ లైన్లు, డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు, రోడ్ల అభివృద్ధి పనులకు భారీగా నిధులు వెచ్చించామని, నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా అధికారులతో సమన్వయం చేస్తున్నామని చెప్పారు అదేవిధంగా షాహీనగర్, కొత్తపేట్, నబీల్ కాలనీ, కొత్తపేట్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల పనులను తక్షణమే ప్రారంభించి, సానిటేషన్, డ్రైనేజ్, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారమే మా బాధ్యతఅభివృద్ధే మా సంకల్పం గా ముందుకు వెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జల్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్, మరియు డి ఈ, ఏఈ, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు, మరియు స్థానిక మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యలో సవాళ్లను అధిగమించి సమాన విద్యా అవకాశాలు కల్పించాలి: ఏఎస్‌యూ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 16 : తెలంగాణలో ప్రాథమిక విద్యారంగం ఒకవైపు కొత్త సంస్కరణలతో ముందుకు సాగుతుండగా, మరోవైపు ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల నమోదు తగ్గుదల, మౌలిక సదుపాయాల సమస్యలు, ఆదివాసీ ప్రాంతాల్లో విద్యా అసమానతలు వంటి సవాళ్లను ఎదుర్కొంటోందని ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సాగబోయిన పాపారావు పేర్కొన్నారు.

2025-26 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం 210 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించడం స్వాగతించదగ్గ చర్య అని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష కార్యక్రమం కింద డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల విస్తరణతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో కొంత మేర విశ్వాసం పెరిగిందన్నారు.అయితే రాష్ట్రంలో సుమారు 15 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో అనేక ప్రాథమిక పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయని పేర్కొన్నారు. దాదాపు మూడు వేల పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతను ఎదుర్కొంటున్నాయని, కొన్ని పాఠశాలల్లో 15 నుంచి 30 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒక్క ఉపాధ్యాయుడే బోధన బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.


యూడైస్‌ఈ ప్లస్ నివేదిక ప్రకారం రాష్ట్రంలోని ప్రతి ఆరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి కేవలం ఒకే తరగతి గదితో నడుస్తోందని, దీనివల్ల బహుళ తరగతుల విద్యార్థులకు ఒకే గదిలో బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గుతూ ఉండటంతో కొన్ని పాఠశాలలు పూర్తిగా మూతపడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ప్రభుత్వం మూతపడిన పాఠశాలల్లో 157 పాఠశాలలను తిరిగి ప్రారంభించడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.

ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మన్ననూర్ తదితర ఆదివాసీ ప్రాంతాల్లో మాతృభాషలో బోధన పరిమితంగా ఉండటం, ఉపాధ్యాయుల ఖాళీలు అధికంగా ఉండటం, మారుమూల తండాలు, గూడెల్లో పాఠశాలలకు చేరుకోవడం కష్టసాధ్యంగా ఉండటం వల్ల డ్రాప్‌అవుట్ రేటు ఎక్కువగా కనిపిస్తోందని తెలిపారు. గోండి, కొయ, కొలాం వంటి స్థానిక భాషల్లో ప్రాథమిక విద్య అందించడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, ఆదివాసీ ప్రాంతాల్లో మాతృభాష ఆధారిత బహుభాషా విద్యను అమలు చేయాలని, ఒకే గది పాఠశాలల సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ సదుపాయాలు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలని డాక్టర్ సాగబోయిన పాపారావు ప్రభుత్వాన్ని కోరారు.

ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం రాష్ట్ర విద్యా విధానంలో ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 20 వేల ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులతో వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి: తెలంగాణ నిరుద్యోగ జేఏసీ




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 16: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను 20 వేలతో భర్తీ చేస్తూ తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత ఉస్మానియా యూనివర్సిటీలో భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం కేవలం ఐదు వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేస్తే జీవో నంబర్-46 ప్రకారం రెండు వేల పోస్టులు హైదరాబాద్‌కు కేటాయింపవుతాయని, మిగిలిన మూడు వేల పోస్టులు రాష్ట్రంలోని 33 జిల్లాలకు పంపిణీ అవుతాయని తెలిపారు. ఈ పరిస్థితిలో ప్రతి వర్గానికి అవకాశాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల పోస్టులతో కాకుండా 20 వేల ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాల గడ్డ అయిన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మరో ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అలాగే నోటిఫికేషన్‌లో లాంగ్ జంప్ అర్హతను 3.5 మీటర్లకు పరిమితం చేయాలని, ఎస్సై పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, కానిస్టేబుల్ పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని కోరారు. జీవో నంబర్-46ను రద్దు చేయడంతో పాటు దరఖాస్తు ఫీజును రూ.1,000 నుంచి రూ.100కు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో మొండి వైఖరి అవలంబిస్తే రాష్ట్రంలోని 33 జిల్లాల యువత పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతుందని మోతిలాల్ నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ మహిళా అధ్యక్షురాలు అస్మా, ప్రధాన కార్యదర్శి ఆర్.కే. వన్నార్ చోళ, అనిత ముదిరాజ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించడానికి కృషి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, జూన్ 16 వార్త మిర్రర్ :

మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీలో నాయకులతో కలిసి పర్యటించి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే డ్రైనేజీ, విద్యుత్ కి సంబందించిన మరియు ఇతర స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు సమన్వయం చేసి వెంటనే సమస్యల పై చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాలనీ అధ్యక్షులు వాసు చారి, సెక్రటరీ మధు ముదిరాజ్ స్థానిక నాయకులు భానూరి రాకేష్, రిజ్వాన్, నరేష్, శ్రీకాంత్ గౌడ్, భీష్మాచారి, యాదయ్య మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని తాట్లవాయి అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు.. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ అనూహ్య మాట్లాడుతూ అంగన్వాడి విద్య పిల్లల పట్ల పునాదిగా ఉంటుందని, ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు విద్య మెదడుపై భారం పడి పిల్లల ఎదుగుదలను అనుచుతుందని, ఆడుతూ పాడుతూ విద్య అంగన్వాడిలో అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ మరుపాక నారాయణ, కార్యదర్శి బానవత్ తిరుమల్ నాయక్, అంగన్వాడీ టీచర్లు సుజాత, చిట్టెమ్మ, విజయలక్ష్మి, విజయ, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.




## బస్టాండ్ నిర్మాణం కొరకు భూమి పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 16జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో స్కూల్ దగ్గర గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరటి శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం లింబాద్రిగౌడ్, గ్రామ సభ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.



## క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి... జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 16

క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు...జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డెర కాలనీ (శివాజీనగర్) గ్రామంలో మంగళవారం డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు...ఈ సందర్భంగా నూతన ఎక్స్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్స్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు.. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తెమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు...సుమారు 60 మందికి పరీక్షలు చేశారు..ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్, సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బోదాసు రాజేష్, ఏఎంఓ సత్యనారాయణ, పర్యవేక్షకులు మాంకిడి శ్రీనివాస్, మురలీధర్, శ్రీనివాస్, డిపిపియం హరీష్, ఎస్టీస్ ఇమ్రాన్, రేడియోగ్రాఫెర్స్ వికాస్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మహనీయుల విగ్రహాల స్థాపనకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, జూన్ 16, వార్త మిర్రర్ :

మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్, మల్లాపూర్ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో భారతీయ మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల స్థాపనకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల విగ్రహాలను వీలైనంత త్వరగా ప్రతిష్ఠించి, వాటి ప్రారంభోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న విగ్రహాల స్థాపన కార్యక్రమానికి భూమిపూజ జరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజన్న మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ కేవలం కొందరి నాయకులు మాత్రమే కాదని, దేశ ప్రజలందరికీ మార్గదర్శకులని కొనియాడారు. విగ్రహ దాతలు యాదాల మల్లేష్, నల్ల బాబు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను బహుకరించే అవకాశం కల్పించిన దళిత సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వాసు చారి, ప్రధాన కార్యదర్శి మధు ముదిరాజు మాట్లాడుతూ తమ కాలనీలో మహనీయుల విగ్రహాలు ప్రతిష్ఠించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ




సంఘం అధ్యక్షులు చేవెళ్ల రమేష్, ఉపాధ్యక్షులు బొల్లారం యాదగిరి, కనక చంద్రం, ప్రధాన కార్యదర్శి గొల్లూరి సోములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ గాయత్రీ యజ్ఞంతో శుభారంభం



కల్వకుర్తి, జూన్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-

నూతన విద్యా సంవత్సరానికి ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీకారం చుడుతూ కల్వకుర్తిలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో విద్యార్థుల్లో సనాతన ధర్మం పట్ల అవగాహన పెంపొందించడం, భారతీయ సంస్కృతి-- సంప్రదాయాల పట్ల గౌరవభావం కలిగించడం, క్రమశిక్షణ, దేశభక్తి, సద్గుణాలను పెంపొందించడమే యజ్ఞం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ..విద్యార్థులు విద్యలో రాణించడంతో



పాటు సంస్కారవంతులుగా ఎదిగి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసి నూతన విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తు బంగారు బాట

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 16 జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పరిధిలో గల ఎనిమిదవ అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు తేదీ 16-06-2026 మంగళవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా ఐదవ వార్డ్ కౌన్సిలర్ కునారపు మానస చేతుల మీదుగా అంగన్వాడీ ప్రీస్కూల్ పిల్లలకి యూనిఫాంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీలో ప్రీస్కూల్ కి నమోదు చేయాలని అంగన్వాడీలోని విద్య పిల్లల భవిష్యత్తు బంగారు బాట లాగా ఉంటుందని వారికి మానసిక ఒత్తిడి లను లేకుండా భుజాల బరువు లేకుండా ఆటపాటల యందు విద్యను అందిస్తూ పిల్లల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని, ప్రైవేట్ స్కూల్ పై అదనపు భారంగా ఫీజులు చెల్లించనవసరం లేకుండా వారికి విద్య ఆరోగ్యం భోజన సదుపాయాలతో పాటు వారి ఆయురారోగ్యాలను మెరుగుపరచడానికి అంగన్వాడీ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఇంతటి మంచి అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం అందుకోవాలని ప్రవేటు పై మోజు తగ్గించుకొని గవర్నమెంట్ స్కూల్ విద్యను అందుకోవడంలో ముందు ముందు పిల్లల భవిష్యత్తు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,



అంగన్వాడీ టీచర్లు మిట్టపల్లి పద్మ, ఉప్పుల రమాదేవి, దీకొండ ఉమాదేవి, ఆయమ్మ లు సుభద్ర, స్వరూప, ప్రీస్కూల్ పిల్లల, తల్లులు, పిల్లలు, గర్భిణీలు పాల్గొనడం జరిగింది.

## శంకర్పల్లి యువశౌర్య సేన

**ధైర్యం,ఐక్యత మరియు దేశభక్తి ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమం. ఫిట్నెస్ డ్రిల్ నిర్వహించి శక్తి సామర్థ్యాలను పరీక్షించుకున్న యువ శౌర్య సేన సైనికులు.**

**యువ శౌర్య సేన వ్యవస్థాపకుడు అధ్యక్షుడు రవీందర్ లంటు.**

**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత .**

**ఉపాధ్యక్షుడు పి. గంగాధర్**

**గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత**




శంకర్ పల్లి జూన్ 16 వార్త మిర్రర్:-

యువ శౌర్య సేన అధ్యక్షుడు రవీందర్ లంటు మాట్లాడుతూ దేశభక్తి కేవలం మాటల్లో చెప్పేది కాదు అది నిరంతరం చూపే ఒక గొప్ప బాధ్యత సైనికుడు తన ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని రక్షిస్తున్నాడు. “ నేను తప్పకుండా వస్తాను... అయితే జాతీయ జెండాను ఎగురవేసి వస్తాను లేదా ఆ జెండాలో చుట్టుకుని వస్తాను “ అని కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన కెప్టెన్ విక్రమ్ బాత్ర అన్న మాటలు ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని నింపుతాయి అన్నారు. దేశ సేవకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి భారత దేశంలో కుల,మత ప్రాంతీయ విభయదాలు లేకుండా మనమంతా భారతీయులం అనే భావనతో కలిసి, మెలిసి ఐక్యతగా జీవించడం,తోటి వారికి సహాయపడుతూ మంచి పౌరుడిగా జీవించడం కూడా దేశభక్తే అని ఆయన తెలిపారు. ఫిట్నెస్ అనేది ఒక్క రోజులో వచ్చేది కాదు క్రమం తప్పకుండా పరుగు, వ్యాయామం అలవాటు చేసుకోవాలి. శారీరక బలం ఎంత ముఖ్యమో అంతకంటే ఎక్కువ మానసిక స్థిరత్వం ముఖ్యం. క్రమశిక్షణ నేర్చుకోవాలని యువ శౌర్య సేన సైనికులలో ధైర్యం, ఐక్యత,దేశభక్తిని నింపారు. అనంతరం ఉపాధ్యక్షుడు పి.గంగాధర్ మాట్లాడుతూ చట్టాలను గౌరవిస్తూ ప్రభుత్వ నిబంధనలను పాటించడం మంచి పౌరుడి లక్షణం. మన దేశంలో వివిధ సంస్కృతులు మతాలు మరియు భాషలు గౌరవిస్తూ ఐక్యతను కాపాడండి. ప్రకృతి విపత్తులు వరదలు, భూకంపాలు సంభవించినప్పుడు ప్రతి ఒక యువ శౌర్య సేన సైనికుడు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో చివరిగా



యువశౌర్య సేన సైనికులు వారి సామర్థ్యాలను పరీక్షించుకోవడానికి విన్యాసాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రవీందర్ లంటు, ఉపాధ్యక్షుడు పి.గంగాధర్, సహాయ కార్యదర్శి ఉష,మరియు హర్షిని, విశాల్ చారి, ప్రశాంతి, కావ్య,లక్ష్మి యువ శౌర్య సేన సైనికులు పాల్గొన్నారు.





# 10 రాష్ట్రాలకు కేంద్రం హై అలర్ట్

## ఎల్ నినో' ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం

## రైతులకు బిగ్ అలర్ట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 16

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌పై పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన 'ఎల్ నినో' ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉందన్న హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.దేశంలోని దాదాపు 10 రాష్ట్రాలలో దీని ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని అంచనా వేస్తున్న తరుణంలో, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వర్షపాతం తక్కువగా నమోదయ్యే జిల్లాల్లో ముందస్తుగా ప్రత్యామ్నాయ ప్రణాళికలను (కంటినజెన్సీ ప్లాన్స్) సిద్ధం చేయాలని, రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించి భరోసా కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు.ప్రతికూల వాతావరణ పరిస్థితులు తలెత్తితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా.. ప్రమాదం పొంచి ఉన్న జిల్లాలను ముందే గుర్తించాలని మంత్రి సూచించారు. అక్కడి స్థానిక వాతావరణానికి, నేల స్వభావానికి అనుగుణంగా ప్రత్యేక పంటల ప్రణాళికను రూపొందించాలన్నారు. "ఆయా ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూమిలో తేమ నిర్వహణ, అంతర పంటల సాగు (ఇంటర్ క్రాపింగ్) తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల రకాలపై రైతులకు ముందస్తుగా విస్తృత అవగాహన కల్పించాలి" అని మంత్రి స్పష్టం చేశారు. రైతులను కంగారు పెట్టే సమాచారం కాకుండా, శాస్త్రీయ విశ్లేషణలతో కూడిన ఖచ్చితమైన పరిష్కార మార్గాలను మాత్రమే వారికి చేరవేయడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని ఆయన నొక్కి చెప్పారు.ఈ రాష్ట్రాలకు హైఅలర్ట్ - కలెక్టర్లకు ఆదేశాలుమహారాష్ట్ర (ముఖ్యంగా విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాలు)కర్ణాటకఆంధ్రప్రదేశ్ (ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం వంటి వర్షభావ జిల్లాలు)గుజరాత్ (సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు) రాజస్థాన్ (పశ్చిమ ప్రాంతం) మధ్యప్రదేశ్ (పశ్చిమ జిల్లాలు) తెలంగాణ ఛత్తీస్‌గఢ్‌జార్ఖండ్ఒడిశా/బీహార్


### పప్పుధాన్యాల స్వయంసమృద్ధి.. పత్తి సాగుకు ప్రాధాన్యత

దేశీయంగా పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్‌ను వేగవంతం చేస్తోంది. పంటల మార్పిడి విధానంలో భాగంగా కందులు, మినుములు, పెసల్ల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక సాయం, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు, పత్తి ఉత్పాదకతను మెరుగుపరిచి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక శాస్త్రీయ పద్ధతులు, మల్చింగ్ (నేలపై కప్పు వేయడం) అంతర పంటల విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు.

### ఎరువుల ముందస్తు సరఫరా.. శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయికి రావాలి

దేశవ్యాప్తంగా సాగునీటి నిల్వలు, ఎరువుల లభ్యతపై సమీక్షిస్తూ, ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఎరువుల నిల్వలు ఆశాజనకంగానే ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే, రుతుపవనాల పురోగతికి అనుగుణంగా మైక్రో-లెవెల్‌లో ఏ జిల్లాలోనూ ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తుగానే సరఫరాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే ఎస్), ఐకార్ (ఐసీఏఆర్ ) సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పరిశోధనా సంస్థల వద్ద ఉన్న ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానం సకాలంలో నేరుగా పంట పొలాల్లోకి చేరినప్పుడే ఈ విపత్కర పరిస్థితుల్లో ఖరీఫ్ పంటలు సురక్షితంగా ఉంటాయని శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యాఖ్యానించారు.

**తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి**





# 2014లో నియమితులైన అధ్యాపకులకు వెంటనే పదోన్నతులు కల్పించాలి: ఔట

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 16:

తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2014లో నియామకం పొందిన అధ్యాపకులందరికీ రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ తుది తీర్పులకు లోబడి షరతులతో కూడిన పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔట ) రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేసింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరికి టౌటా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సి.హెచ్. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ చలమల వెంకటేశ్వర్లు, సలహాదారులు ప్రొఫెసర్ సి. కాసిం, ప్రొఫెసర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ మద్దిలేటి తదితరులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అన్ని శాఖల్లో పదోన్నతుల విషయంలో సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న నేపథ్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో కూడా పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని వారు కోరారు. గత 12 సంవత్సరాలుగా అధ్యాపకులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు, సహజ న్యాయ సూత్రాలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ఇకపై జాప్యం చేయకుండా పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రక్రియ ప్రారంభం కాకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఉద్యోగికి ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టౌటా ప్రతినిధులు డాక్టర్ ఎ. పున్నయ్య, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ అడికె నాగరాజు, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నీలిమ, డాక్టర్ శిరీష, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ జమీల్ అహ్మద్, డాక్టర్ లక్ష్మణ్ చక్రవర్తి, డాక్టర్ రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను



సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు.


# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను



కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు.ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కీల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు.షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళ్ళు ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు "వర్చువల్ అరెస్ట్"లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో వారి భయాన్ని మరింత పెంచింది.